# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 429 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.03.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఏఐసీసీ సదస్సు హాజరుకానున్న సీఎం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**

ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో శని వారంఉదయం 9 గంటలకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) వార్షిక సదస్సు జరగనుంది. ఈ సదస్సులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈక్రమంలో నిన్న సాయంత్రమే రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఏఐసీసీకి చెందిన న్యాయ, మానవ వనరులు, ఆర్ఐ విభాగం ఈ సదస్సును నిర్వహిస్తోంది.

## నేడు రాష్టానికి గడ్కరీ.2 ఎన్ హెచ్ లు జాతికి అంకితం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇవాళ రాష్ట్రంలో పర్యటించనున్నారు. సీఎం చంద్రబాబుతో కలిసి రాష్ట్ర పరిధిలో నేషనల్ హైవేలకు సంబంధించి రూ.5,233 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. విస్తరణ పనులు పూర్తైన మదనపల్లె-పీలేరు, కర్నూలు-మండ్లెం జాతీయ రహదారులను ప్రారంభించి జాతికి అంకితమిస్తారు. మరో 27 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.

## సృష్టి ఘటనతో అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 2**

రాష్ట్రంలోని ఐ వి ఎఫ్ సెంటర్లపై ప్రభుత్వం దృష్టి.. హైదరాబాద్‌లో తనిఖీలు చేయనున్న వైద్య ఆరోగ్యశాఖ మూడు రోజుల పాటు 35 బృందాలతో తనిఖీలు.. తర్వాత జిల్లాల్లో తనిఖీలు చేయనున్న వైద్యారోగ్యశాఖ తెలంగాణలో మొత్తం 381 IVF సెంటర్లు ఉన్నట్లు గుర్తింపు. 29 అంశాలతో లిస్ట్ రెడీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ.

## విజయవాడ-హైదరాబాద్‌కు గ్రీన్ ఎక్స్‌ప్రెస్ హైవే

అమరావతి బ్యూరో : విజయవాడ–హైదరాబాద్‌కు గ్రీన్ ఫీల్డ్ హైవేను మంజూరు చేస్తున్నట్లు కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. మంగళగిరి సికె కన్వెన్షన్ హాల్‌లో శనివారం సాయంత్రం 29 ప్రాజెక్టులు రూ.5,223 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు పేర్కొ న్నారు. రూ.6,700 కోట్లతో హైదరాబాద్– విజయవాడ రోడ్డు 6 లైన్లు, రూ.2,600 కోట్లతో విజయవాడ–మచిలీపట్నం 6 లైన్ల రోడ్డు, రూ.2 వేలకోట్లతో వినుకొండ–గుంటూరు 4 లైన్ల రోడ్డు, రూ.4,200 కోట్లతో గుంటూరు–నిజాంపట్నం 6 లైన్ల రోడ్డు, బుగ్గకయిప–గిద్దలూరు మధ్య రూ.4,200 కోట్లతో 4 లైన్ల రోడ్డు, రూ.2,500 కోట్లతో ఆకివీడు–దిగుమర్రు 4 లైన్ల రోడ్డు, రూ.4,200 కోట్లతో పెడన–లక్ష్మీపురం 4 లైన్ల రోడ్డు, ముద్దనూరు–కడప 4 లైన్ల రోడ్లు కోసం రూ.1,182 కోట్ల ప్రాజెక్టులు మంజూరు చేస్తున్నట్లు నితిన్ గడ్కరీ సభా వేదికపై నుంచి ప్రకటించారు.

## పాపాత్ములు పాతిపెట్టిన పాపాలు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**



జయేంద్రసరస్వతిస్వామి క్రైస్తవ మతమార్పిడి కి అడ్డుగా ఉన్నాడనే నెపంతో ..ఆయన్ని .హత్య కేస్ తో అరెస్ట్ చేయించిన (సోనియా) కాంగ్రెస్ పార్టీ నాటి తమిళనాడు ముఖ్యమంత్రి (జయలలిత) కుట్రలతో కావాలనే అరెస్ట్ చేయించారు ఆనాటి తమిళనాడు పోలీసులు సహకరిచకపోతే అప్పటి ఆంధ్రప్రదేశ్ సీఎం రాజశేఖర్ రెడ్డి పోలీస్ బృందాన్ని పంపించి మరీ అరెస్ట్ చేయించారు.

స్వామి జి చెన్నై కోర్టుకు వచ్చినపుడు కనీసం ఆయన కూర్చోవడానికి కూడా అవకాశం. ఇవ్వలేదు నాటి హిందూముసుగులో ఉన్న క్రైస్టియన్ మతోన్మాద న్యాయవాదులు, పైగా స్వామీజీ నీ బండబూతులు. కూడా తిట్టారు.

మనం మర్చిపోవచ్చు! కానీ

కాలం మర్చిపోదు కర్మ అనుభవించాలి. 2004 నవంబరులో, తమిళనాడు పోలీసులు జయేంద్ర సరస్వతి స్వామిని హత్య కేసులో అరెస్టు చేశారు. ఈ అరెస్టు అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. అయితే!.. ఈ కేసులో ఆయనను దోషిగా తేల్చలేదు. ఆ తర్వాత విడుదలయ్యారు. 2018లో గుండెపోటుతో కంచిలో తుది శ్వాస విడిచారు. అంత్యక్రియలుఆయన అంత్యక్రియలు కాంచీపురంలో జరిగాయి.

వారసుడు జయేంద్ర సరస్వతి తర్వాత, శంకర విజయేంద్ర సరస్వతి 70వ పీఠాధిపతిగా బాధ్యతలు చేపట్టారు.

ఆయన్ని అన్యాయంగా కేసులో ఇరికించిన వాళ్లలో కొందరు అంతకంతకూ అనుభవించి కుళ్ళి కృశించి ఆయనగారు శివైక్యం కాకమునుపే సర్వనాశనమై ఖండ ఖండాలుగా కత్తిరింపబడి పోయారు.. ఇంకొందరు మిగిలున్నారు..వాళ్లకి కూడా హీనదశ వచ్చి,ఆ పోయే కాలం ఎప్పుడూ దాపురిస్తుందో ఆ కాలమే నిర్ణయిస్తుంది.కర్మబిదాటబివశమా నరుడా??

## కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్పించిన అధికారులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2 ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సీఎంకు నివేదికను అందజేసిన అధికారులు నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు కమిటీని నియమించిన ప్రభుత్వం నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా కమిటీ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని ఈనెల 4న రాష్ట్ర కేబినెట్ కు సమర్పించనున్న కమిటీ.



## ఎన్ సి సి శిబిరంలో డాఫోడిల్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రోత్సాహక కార్యక్రమం**

**సేవ కార్యక్రమలు చేసేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల చైర్మన్ చింతల నరేందర్**





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలోని కంబెండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ - 6 లో డాఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. ఈ క్యాంప్‌ను కల్నల్ ఎస్.ఎస్. రామదురై నేతృత్వంలో విజయవంతంగా నిర్వాహించుకొని పది రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ)పాఠశాల కు చెందిన 9 మంది విద్యార్థులు పాల్గొని, వివిధ రంగాల్లో తమ సామర్థ్యాన్ని చాటారు. ముఖ్యంగా డ్రిల్ పరేడ్, సెక్షన్ ఫార్మేషన్, యుద్ధ విన్యాసాలు, ఫీల్డ్ క్రాఫ్ట్, షాక్ క్లాసులు, రిపబ్లిక్ డే స్పెషల్ ట్రైనింగ్ వంటి విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ)పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రోత్సాహక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా

చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ...మా విద్యార్థులు కేవలం పాఠశాల విద్యలోనే కాదు, జాతీయ స్థాయిలో భద్రతా వ్యవస్థకు అవసరమైన శిక్షణలోనూ అద్భుతంగా రాణిస్తున్నారు. ఎన్సీసీ శిక్షణ ద్వారా వాళ్లలో నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జాతీయత పట్ల గౌరవం పెరిగింది అని ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులు ఆయుధ వినియోగం, వ్యూహాత్మక దాడుల విధానాలు,

శత్రు శిబిరాల ధ్వంసం వంటి ప్రాక్టికల్ ట్రైనింగ్‌ను కూడా పొందరిని.మా పాఠశాల విద్యార్థులు ఎన్ సి సి లో ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడేట్స్ తో సేవ కార్యక్రమలు చేసేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది చైర్మన్ చింతల నరేందర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి, ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపా ధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల, కిరణ్మయి, ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో కేన్సర్ ఆస్పత్రికి 13న శంకుస్థాపన

తుళ్లూరు (గుంటూరు జిల్లా) :నివాస్ న్యూస్ ప్రతినిధి రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో బసవ తారకం కేన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి ఆగస్టు 13న సిఎం చంద్రబాబునాయుడు భూమి పూజ చేస్తారని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. ఆస్పత్రి నిర్మాణ స్థలాన్ని సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ఎం.ప్రవీణ్‌తో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం భవన నిర్మాణ సంస్థలు, సిఆర్‌డిఎ ప్రతినిధులతో చర్చించారు. ఆస్పత్రి నిర్మాణం మొత్తం మూడు దశల్లో పూర్తి చేయనున్నట్టు సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ప్రవీణ్‌కు ఎమ్మెల్యే వివరించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలపై కీలక సూచనలు చేశారు. రోగులకు అధునాతన వైద్యం అందించే దిశగా నిర్మాణాన్ని తీర్చి దిద్దుతామని తెలిపారు. 2014–19లో అప్పటి టిడిపి ప్రభుత్వ కేన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి 15 ఎకరాలను కేటాయించింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిర్మాణ పనుల ఊసే లేకుండా పోయింది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆస్పత్రి నిర్మాణానికి మరో ఆరు ఎకరాలు కేటాయించారు. దీంతో బాలకృష్ణ ఇటీవల ఆస్పత్రి స్థలాన్ని పరిశీలించారు.









## ఉప ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవ్వాలి కేసీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని ఇప్పటి నుంచే ఎన్నికలకు సన్నద్ధమవ్వాలని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు గట్టిగా కృషి చేయాలన్నారు. బనకచర్ల ప్రాజెక్టును నిర్మించి తీరుతామని ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ మౌనంగా ఉండటాన్ని ఎండగట్టాలని కేసీఆర్ పేర్కొన్నారు

# తిరుమలశ్రీవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



**తిరుమల తిరుపతి నివాస్ న్యూస్ ఆగస్ట్ 2**

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో గడ్కరీ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజల సంక్షేమం కోసం, పేదల జీవితాలు మెరుగుపడాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. నితిన్ గడ్కరీ వెంట టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

# రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**

రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈరోజు(శనివారం) పీఎం కిసాన్ 20వ విడత నిధులను ప్రధాని మోదీ విడుదల చేయనున్నారు. దీంతో 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. లబ్ధిదారుల ఖాతాల్లో రూ.20,500 కోట్లను కేంద్ర ప్రభుత్వం జమ చేయనుంది.


# గురుకులాల్లో గొడ్డు కారంతో మాడిపోయిన అన్నం



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 2**

తెలంగాణలో అధ్వానంగా మారుతున్న గురుకుల పాఠశాలలు మహబూబాబాద్ జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు గొడ్డు కారంతో మాడిపోయిన అన్నం పెడుతున్న సిబ్బంది పాఠశాల పరిసరాల్లో అపరిశుభ్రత, పిల్లలకు పెట్టే భోజనంచూసిసిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

# తొక్కిసలాట ఘటనలో 18 మంది మృతి కారణం ఇదే



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**

ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ఫిబ్రవరి 15న తొక్కిసలాట జరిగి 18 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు గల కారణాన్ని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం రాజ్యసభకు వివరించారు. తలపై పెద్ద లగేజీ మోస్తున్న ఓ వ్యక్తి కింద పడిపోవడంతోనే గందరగోళం జరిగి తొక్కిసలాటకు దారితీసిందన్నారు. యూపీలోని మహా కుంభమేళా సమయంలో ఒక్కసారిగా రద్దీ పెరగడంతో14వ నంబరు ప్లాట్‌ఫాంపై ఈ దుర్ఘటన జరిగిందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# ఎసిబికి ఎదురుదెబ్బ

అమరావతి : ఎసిబికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ సంస్థ రిజిస్టర్ చేసిన 15 అవినీతి కేసులను హైకోర్టు రద్దు చేసింది. సాధారణ పోలీస్‌స్టేషన్ల తరహాలోనే ఎసిబికికూడా ప్రత్యేకంగా పోలీసు స్టేషన్లు ఉంటాయి. అయితే, వాటిని ప్రభుత్వం ఎసిబి పోలీస్‌స్టేషన్లుగా గుర్తిస్తూ నోటిఫై చేయాలి. అలా నోటిఫై చేసిన స్టేషన్లలోనే ఎసిబి అధికారులు కేసులు రిజిస్టర్ చేయాల్సి ఉంటుంది. అయితే, రాష్ట్రంలో ఎసిబి అధికారులు దానికి భిన్నంగా వ్యవహరించారు. సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సిఐయు)లో కేసులు నమోదు చేశారు. అయితే, ఇది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న విశాఖపట్నంకు చెందిన మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ దాయం రంగారెడ్డితో పాటు మరో 14 మంది హైకోర్టు ను ఆశ్రయించారు.

# మా నీళ్లు మాకు కావాలి, మా హక్కు మాకు కావాలి అని అడిగితే ప్రాంతీయ విభేధాలు రెచ్చగొడుతున్నామని మాట్లాడుతున్నారు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 2**

మా ప్రజల బతుకుదెరువు, మా భవిష్యత్తు గురించి మాట్లాడకపోతే తప్పు.. మాట్లాడితే కాదు.. రేవంత్ రెడ్డి ఎలాగో మాట్లాడాడు.. కానీ తెలంగాణ సాధించిన పార్టీగా మేము తప్పకుండా ప్రశ్నిస్తాము. గతంలో మీ నాన్న చంద్రబాబు కర్ణాటక ఆల్మట్టి ప్రాజెక్ట్ ఎత్తు పెంచుతామంటే దాని మీద అనంతపురంలో కాట్లాడటం, మహారాష్ట్రలో బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా మాట్లాడటం కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టినట్టేనా..? మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

# పిచ్చిగా వదరితే చెప్పుతో కొడతా..!


## అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్..!



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**

చెప్పు తెగుద్ది...! మీ ఇంట్లో ఆడాళ్ళని ఇలా అంటే ఊరుకుంటారా. అసభ్యకరంగా కామెంట్స్ చేసిన యువకులకు సూటిగా వార్నింగ్ ఇచ్చిన అనసూయ. ప్రకాశం జిల్లా మార్కాపురంలో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనసూయ.

# తెలంగాణలో ఆపరేషన్ ముస్కాన్ సక్సెస్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 02**

తెలంగాణ పోలీసులు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ మంచి ఫలితాలను ఇస్తోంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న బాల కార్మికులను రక్షించిన పోలీసులు వారి కుటుం బాలకు అప్పగించారు. ముస్కాన్ ఆపరేషన్ గురించి వివరాలు శుక్రవారం ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీ చారుసిన్హా మీడియాకు తెలిపారు. ఈ ఆపరేషన్ లో 7,678 మంది చిన్నారులను రక్షించారు.వారిని తల్లి దండ్రులకు అప్పగించినట్టు చారుసిన్హా తెలిపారు. అందులో 7,149 మంది బాలురు, 529 మంది బాలికల ఉన్నట్లు వెల్లడించారు. పోలీసులు రక్షించిన వారిలో ఎక్కువగా మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. ఈ రెండు రాష్ట్రాల నుంచే 3,783 చిన్నారులు ఉన్నా రు. నలుగురు చిన్నారులు నేపాల్‌కు చెందిన వారిగా గుర్తించారు. పోలీసులు రక్షించిన వారిలో 6,718 మంది బాలకార్మిలుగా పనిచేస్తున్నారు. స్ట్రీట్ చిల్డ్రన్స్ 357, భిక్షాటన చేస్తున్న వారు 42 మంది ఉన్నట్లు తెలిపారు. ఇతర పనులలో 559 మంది ఉన్నట్లు గుర్తించారు. పిల్లలను బాల కార్మికులుగా మార్చుతున్న నిందితులపై 1,713 కేసులు పెట్టామని చారుసిన్హా తెలిపారు. వారిలో1,718 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కాపాడిన పిల్లలలో 6,593 మంది పిల్లలను వారి కుటుంబాలకు అప్పగించారు. 1,049 మంది చిన్నారు లను రెస్క్యూ హెూంకు తరలించారు. ఈ ఆపరేషన్‌ను ఒకే నెలలో జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ, ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,రెవెన్యూ, చైల్డ్ వెల్ఫేర్ విభాగాలు సంయు క్తంగా నిర్వహించాయని పోలీసులు తెలిపారు.

# కావలి లో రైతులకు అండగా వుంటా...

## రైతు సంక్షేమమే ధ్యేయంగా మన మంచి ప్రభుత్వం

## కావలి చరిత్ర లో రైతులకు రెండో కారు పంటకు నీరు ఇవ్వడం ప్రథమం..

## ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి





కావలి నియోజకవర్గంలో ప్రతి రైతుకు అండగా ఉంటానని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అన్నారు.శనివారం కావలి పట్టణంలో కలయిక కళ్యాణమండపం లో అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.కావలి నియోజకవర్గనికి రూ.12,0388 కోట్ల రూపాయలు మంజురు కావడంతో మేఘ చెక్కును ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఆవిష్కరించారు.అర్హులైన ప్రతి రైతు అకౌంట్ లోకి డబ్బులు జమ చేయడం జరుగుతుంది అన్నారు. కావలి చరిత్ర లో ఎన్నడు లేని విధంగా రైతులకు రెండో కారు పంటకు నీరు ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పకృతి పులకించిపోయి సకాలంలో వర్షలు కురుస్తున్నాయి అన్నారు.జిల్లా లో సోమశిల, కండలేరు డ్యామ్ లు రావడానికి కారణం టీడీపీ ప్రభుత్వం, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అన్నారు.ఈరోజు కావలి నియోజకవర్గం లో అన్న చెరువుల్లో పుస్కాలంగా నీరు ఉన్నాయన్నారు.

# శబరిమల రోప్ వే



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**

రోప్‌వే ప్రాజెక్ట్ యొక్క సన్నిధానం మరియు పంపా స్టేషన్ల బయటి గోడను 2 మీటర్లు తగ్గించాలనే అటవీ శాఖ యొక్క కొత్త ప్రతిపాదనను దేవస్వం బోర్డు ఆమోదించింది. చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ (ఫారెస్ట్ మేనేజ్‌మెంట్) నేతృత్వంలో జరిగిన స్థల తనిఖీలో అటవీ భూమి పరిమాణాన్ని తగ్గించే ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి. రోప్‌వే ప్రణాళికలో పంపా హిల్‌టాప్ మరియు మలికప్పురం పోలీస్ బ్యారక్‌లలోని స్టేషన్లకు ఆనుకొని 10 మీటర్ల ప్రాంతం ఉంది. దీనిని 8 మీటర్లకు తగ్గించాలి. ఉద్యోగుల కోసం కార్యాలయం మరియు నివాస భవనాలను స్టేషన్ లోపలే నిర్మించాలని మరియు చెట్లను నరికివేయడానికి బదులుగా నాటాలని సూచించబడింది. ఈ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా కేంద్ర ఆమోదం పొందాలి. బదులుగా, కులతుపుజలోని కట్టిలప్పర వద్ద భూమిని అటవీ శాఖకు అప్పగించారు. 40 నుండి 60 మీటర్ల ఎత్తు వరకు 5 స్తంభాలు కలిగిన ఈ ప్రాజెక్టుకు కేంద్ర పులుల సంరక్షణ సంస్థ, కేంద్ర అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ, బెంగళూరు ప్రాంతీయ కార్యాలయం మరియు కేంద్ర వన్యప్రాణి బోర్డు అనుమతి అవసరం. మొత్తం 80 చెట్లను నరికివేయాల్సి ఉంటుంది. డిజైన్‌లో ఎటువంటి మార్పు ఉండకూడదని మరియు సాధ్యమైనంతవరకు చెట్ల నరికివేతను నివారించాలని అటవీ ప్రధాన సంరక్షణాధికారి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు మొత్తం ఖర్చు రూ. 250 కోట్లు. నిర్మాణ పనులను దామోదర్ రోప్‌వే ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ (ప్రైవేట్) లిమిటెడ్ నిర్వహిస్తోంది.

దేవస్వం బోర్డు సభ్యుడు

ఎ.అజికుమార్, దేవస్వం కమిషనర్ సునీల్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామా ప్రసాద్, ఫారెస్ట్ విజిలెన్స్ డిఎఫ్ఓ ఎస్. వినోద్, పెరియార్ టైగర్ సంక్చురి డిప్యూటీ డైరెక్టర్ సందీప్ నాయర్, రన్నీ డిఎఫ్ఓ ఎన్. రాజేష్, మరియు రోప్‌వే కన్స్ట్రక్షన్ కంపెనీ ఆపరేషన్స్ హెడ్ ఉమా నాయర్ సంయుక్తంగా తనిఖీ చేశారు.

# ఇలాగే కొనసాగితే హిమాచల్ కనుమరుగయ్యే ప్రమాదం ఉందిసుప్రీంకోర్టు తీవ్ర హెచ్చరిక

**హిమాచల్‌లో నెలకొన్న పర్యావరణ సంక్షోభంపై సుప్రీంకోర్టు ఆందోళన**

**జాగ్రత్తలు తీసుకోకపోతే రాష్ట్రం కనుమరుగయ్యే ప్రమాదం ఉందంటూ వ్యాఖ్య**

**ఈ రుతుపవనాలతో రూ.1500 కోట్ల భారీ నష్టం**

**వరదలు, కొండచరియలు విరిగిపడటంతో 88 మంది మృతి**

**అడ్డూఅదుపూ లేని పట్టణీకరణే కారణమంటున్న నిపుణులు**

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 2**




హిమాచల్ ప్రదేశ్‌లో నెలకొన్న పర్యావరణ సంక్షోభంపై భారత అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వాతావరణ మార్పులను అరికట్టడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి తక్షణమే కఠిన చర్యలు చేపట్టకపోతే, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం కనుమరుగయ్యే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. రాష్ట్రంలో జరుగుతున్న పర్యావరణ విధ్వంసంపై ఇటీవల విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ రుతుపవన కాలంలో హిమాచల్ ప్రదేశ్ ప్రకృతి ప్రకోపానికి తీవ్రంగా నష్టపోయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో హిమాలయ ప్రాంతం అతలాకుతలమవుతోంది. ఈ విపత్తుల కారణంగా ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 88 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 35 మంది గల్లంతయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 1,300కు పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ప్రకృతి వైపరీత్యాల వల్ల రాష్ట్రానికి దాదాపు రూ.1500 కోట్ల మేర ఆర్థిక నష్టం వాటిల్లినట్లు అంచనా. రోడ్లు, విద్యుత్ లైన్లు వంటి కీలక మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. హిమాచల్‌లో విపత్తుల తీవ్రత పెరగడానికి మానవ తప్పిదాలే ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా అడ్డూఅదుపూ లేని పట్టణీకరణ, విచక్షణారహితంగా అడవుల నరికివేత, పటిష్ఠమైన ప్రణాళికలు లేకుండా చేపడుతున్న నిర్మాణాల వల్లే పర్యావరణ సమతుల్యత దెబ్బతిని, విపత్తుల ప్రభావం అధికమవుతోందని వారు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని, సుస్థిర అభివృద్ధి ప్రణాళికలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఇప్పటికైనా మేల్కొని సరైన చర్యలు తీసుకోకపోతే హిమాచల్ ప్రదేశ్ పర్యావరణ స్థిరత్వానికే కాకుండా, అక్కడి ప్రజల భద్రత, జీవనోపాధికి కూడా ముప్పు తప్పదని హెచ్చరించింది.

# మెగా డీ ఎస్ సి ఫైనల్ కీ విడుదల!

**అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 02**




ఏపీ మెగా డీఎస్సీ పరీక్షలకు సంబంధించిన ఫైనల్ కీ అధికారులు విడుదల చేశారు. ఈ మేరకు డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి, అధికారికంగా వెల్లడించారు.అభ్యర్థులు https://apdsc.apcfss.in వెబ్‌సైట్‌కి వెళ్లి తమ హాల్ టికెట్ నంబర్‌తో లాగిన్ అయ్యి కీని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రిలిమినరీ కీ విడుదలైన తర్వాత, అభ్యర్థుల నుండి వచ్చిన అభ్యంతరాలను అధికారులు పరిశీలించి, విషయ నిపుణుల బృందం

ఈ అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి తుది కీ " రూపొందించినట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ తెలిపారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విడుదల కాగా,

మొత్తం 16,347 పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 3,36,307 మంది దరఖాస్తు చేసుకోగా, 92.90% మంది పరీక్షలకు హాజరయ్యారు. జూన్ 6 నుంచి జూలై 2 వరకు 23 రోజులు పాటు రెండు సెషన్లలో పరీక్షలు జరిగాయి.

# నేడు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల!



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 2

ఎన్నికల సమయంలో కూటమి సర్కార్ ఇచ్చిన హామీలను నెరవేర్చి దిశగా ఏపీ సీఎం చంద్రబాబు దూసుకుపోతున్నారు. సూపర్ సెక్స్ హామీల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని నేటి నుంచి అమలు చేసినట్లు ప్రకటించారు. ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరయ్యపాలెంలో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 46 85 838 రైతు కుటుంబాలు లబ్ధి పొందుతాయన్నారు. మొదటి విడతలో ఒక్కొక్క రైతు ఖాతాలో ఐదు వేలు జమ చేస్తారు మొత్తం రూ. 2,342. 92 కోట్లు నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. కేంద్ర వాటా తో కలిపి మొత్తం రూ.7 వేలు అందిస్తామన్నారు అన్నదాత సుఖీభవ అమలు సన్నద్ధ తపై రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక రెవిన్యూ వ్యవసాయ జల వనరుల శాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలు పాల్గొన్నారు. సీఎం.చంద్రబాబు సూచించారు అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్ఫోన్లకు ఒక రోజు ముందే మన మిత్రులారా సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను ఆక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలి అని తెలిపారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజాప్రతినిధులు పాల్గొనాలని సీఎం నిర్దేశించారు. ఇప్పటివరకు రైతులకు ప్రభుత్వం అందించిన సాయం ఇతర వివరాలతో కరపత్రం రూపొందించి సత్వస్థాయిలో పంచాలని కలెక్టర్లకు సూచించారు


# భర్త వేధింపులు మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2

హైదరాబాద్ రాచకొండ కమిషనరేట్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా పనిచేస్తున్న మనీషా (28) ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. వారం రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన మనీషా.. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. భర్త వేధింపుల కారణంగానే ఆత్మహత్య చేసుకుందని, తమకు న్యాయం చేయాలని ఆస్పత్రి వద్ద కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు.పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పోలీసు కస్టడీలో డాక్టర్ నమ్రత 'సృష్టి' కథలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2

సరోగసీ కేసులో డాక్టర్ నమ్రతను గోపాలపురం పోలీసులు 5 రోజుల కస్టడీకి తీసుకున్నారు.డీసీపీ పర్యవేక్షణలో విచారించగా, ఆమె పొడిపొడిగా సమాధానమిస్తూ, తనకు తెలియదని బుకాయించే ప్రయత్నం చేసింది. సృష్టి ఆసుపత్రుల వివరాలు, రికార్డుల మాయం గురించి ప్రశ్నించగా సహకరించలేదు. కల్యాణి, సంతోషిని కూడా కస్టడీకి తీసుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర మొదటి రోజే తిరగబడ్డ జనం





నివాస్ న్యూస్ ప్రతినిధి

గంటన్నర ట్రాఫిక్ జామ్ చేయడంతో మమ్మల్ని ఇబ్బంది పెడుతూ ఈ యాత్రలు ఏంటని తిరగబడ్డ జనం మీరు ప్రజల కోసం ఉన్నారా లేక ప్రజాప్రతినిధుల కోసం ఉన్నారా అంటూ పోలీసుల ను నిలదీసిన జనం వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పాదయాత్రలో సామాన్య ప్రజలకు ఇబ్బందులు మీనాక్షి నటరాజన్ పాదయాత్ర అనంతరం కొడంగల్ ఎక్స్ రోడ్ వద్ద మీటింగ్ కొడంగల్, షాద్ నగర్, హైదరాబాద్ వెళ్ళే రూట్లో ట్రాఫిక్ ఆపేసిన పోలీసులు

ట్రాఫిక్ ఆపడంపై పోలీసులపై ప్రజల ఆగ్రహం

సుమారు గంటన్నర సేపు పరిగిలో ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులపై మండిపడ్డ ప్రజలు ఎంత సేపు ఆగాలి సార్ అంటూ పోలీసులను నిలదీసిన ప్రజలు మాకు పనులు ఉండవా మీ మీటింగులు ఓపెన్ హాల్లో పెట్టుకోండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు చిన్న పిల్లలు ఉన్నారు గంటన్నర నుండి ఇబ్బందులు పడుతున్నామని చెప్పినా వదలని పోలీసులు

# తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ (భూ భారతి భూమి హక్కుల)చట్టం -2025 అవగాహన సదస్సులో గౌరవ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గారు

## రైతు వేదిక అప్పాయిగూడెం సింగరేణి








హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2

సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామంలో రైతు వేదిక నందు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ (భూ భారతి భూమి హక్కుల)చట్టం 2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, వ్యవసాయ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, భూ భారతి రూపకర్త భూమి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దయెత్తున గత పాలకులు ఈ రాష్ట్రాన్ని ధరణి పేరుతో కొల్లగొట్టినారు ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి రెవిన్యూ చట్టాని తీసుకొచ్చి రైతు హక్కులను కాపాడాలని భూ భారతి చట్టాని తీసుకొచ్చి రైతు పక్షాన నిలబడి అనేక కార్యక్రమాలు చేపట్టింది.. దాంట్లో భాగంగానే ఈరోజు అయొక్క చట్టాల పైన రైతులకు అవాహన కల్పించడం మంచి పరిణామం అని తెలియజేసినారు.. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రైతుల హక్కుకు కాపాడాలని అనేక చట్టాలను తీసుకొచ్చి ప్రభుత్వం ఏదైన ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని గుర్తుచేస్తున్న అని వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు ఎం ఆర్ ఓ. తదితర అధికారులు పాల్గొన్నారు...

# గొర్రెల స్కాంలో కొనసాగుతున్న ఈడీ దర్యాప్తు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2

తెలంగాణలో సంచలన సృష్టించిన గొరిల్లా పంపిణీ పథకంలో వెయ్యోట్లపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించండి అభివృద్ధి పథకం అమలులో భారీ ఒకత ఒక జరిగాయని ఆరోపిస్తూ అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్లు ఆధారంగా ఈడి అధికారులు రంగంలోకి దిగి గత ప్రభుత్వంలోని సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డిగా ఉన్న జి కళ్యాణ్ కుమార్ ఇతర లబ్ధిదారులు మధ్యవర్తుల నివాసాలలో సోదాలు నిర్వహించారు.

ఈ సోదరులు అనే ఖాతారాలు సేకరించినట్లు ఈడి అధికారులు ప్రకటించారు వివిధ ప్రభుత్వ అధికారులకు ముడుపుల రూపంలో అక్రమ చెల్లింపులు జరిగినట్లు సూచించే పత్రాలను స్వాధీనం చేసుకున్నారు రెండు వందలకు పైగా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన చెక్కుబుక్లు పాసుబుక్కులు డెబిట్ కార్డులు 31 సెల్ ఫోన్లు 20 సిమ్ కార్డులు సీట్ చేశారు. గొర్రెల పంపిణీ స్కీమ్ లో లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేని వారు ఉన్నట్లు ఈడి అధికారులు గుర్తించారు. అసలు గొర్రెలు కొనుగోలు లేదా విక్రమ్ జరగలేదని కానీ 1000 కోట్ల రూపాయలు మాయం చేసినట్లు పేర్కొన్నారు నకిలీ విక్రతలు దోచుకున్నట్లు ఆధారాలు గుర్తించారు. ఈడి సోదాల్లో ప్రభుత్వ అధికారులకు ఇతరులకు కిక్ బ్యాగ్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు నకిలీ చెక్ బుక్కులు పాస్ బుక్కులు స్వాధీనం చేసుకున్నారు రికార్డుల ఆధారంగా పశువర్ధక శాఖ గొర్రె లు, మేకల డెవలప్మెంట్ ఫెడరేషన్ లో సీజ్ చేసిన గొర్రెల పంపిణీ స్కీమ్ రికార్డులు బ్యాంక్ స్టేట్మెంట్ల ఆధారంగా ఈటీవీ ఛానల్ లో నిందితులను ప్రశ్నిస్తుంది. గొర్రె పిల్లల కొనుగోలు తరలింపు లబ్ధిదారులకు అప్పగింత నిధుల బద్దలాయింపు వరకు ఆర్థిక శాఖ మంజూరు చేసిన నిధులకు సంబంధించిన రికార్డుల కీలకంగా మారాయి. నిధుల దారి మళ్లింపుకు సూత్రధారులైన కళ్యాణ్ సహా మరో ఇద్దరిని అరెస్ట్ చేసేందుకు సిద్ధమవుతోంది కంప్యూటర్ అండ్ ఆడిటర్లు జనరల్ కాగ్ నివేదిక కూడా గొర్రెల పంపిణీలో కుంభకోణం జరిగినట్లు గుర్తించండి తెలంగాణ వ్యాప్తంగా1000 కోట్ల కుపైగా

అక్రమాలు జరిగాయని ఈడి అంచనా వేసింది ఈ కుంభకోణంలో ఎవరి పాత్ర ఎంత ఇంకా ఎంతమంది అక్రమాలకు పాల్పడ్డార నీ విషయంపై దర్యాప్తు కొనసాగిస్తుంది.

# సమ్మక్క - సారక్క పేరుతో స్థాపించిన విశ్వవిద్యాలయం

## గిరిజనుల భవిష్యత్తు నిర్వీర్యం చేసే ఓ మోసం

## చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు



హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 2:

ములుగు జిల్లా – ఏజెన్సీ ప్రాంతం

అయ్యా కేంద్ర మంత్రులారా ! ఒక్కసారి వెనక్కి తిరిగి చూడండి

ఒక్కసారి ములుగు జిల్లా గిరిజన విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారా?

పూటకోసమే కాదు.

భవిష్యత్తు కోసం పోరాడే గిరిజన యువత ఆశల కన్నీరు మీకు కనిపించట్లేదా?

సమ్మక్క – సారక్క పేరు చెబితే పూనకమొస్తుంది – కానీ అదే పేరుతో స్థాపించిన యూనివర్సిటీకి కోర్సులే లేవంటే

ఇది ప్రజాస్వామ్యానికి క్షతమా?

పాత్రలు ఇచ్చి సరుకులు మర్చిపోయిన పాలనలా కేంద్ర వైఖరి?

గిరిజనుల కోసం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సమ్మక్క – సారక్క గిరిజన విశ్వవిద్యాలయం, నేడు కేవలం బోర్డు వరకే పరిమితమైందంటే అది వనదేవతల అవమానం కాదా?

"పేరున్న యూనివర్సిటీకి కోర్సులుండవు – ఇది గిరిజనుల బంగారు భవిష్యత్తుకు చీకటిమయం కాదా "

సంఘటన నేపథ్యం:

ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ యూనివర్సిటీ,

గిరిజన యువతకు ఉన్నత విద్యా ఆశలను బలపరిచే ఉద్దేశంతో స్థాపించబడింది.

కానీ, ఇప్పటికీ కనీస డిగ్రీ కోర్సులు తూతూ మంత్రంగా ప్రారంభించి దీన్ని విద్యా వేధింపుగా పరిగణించాలా?

ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్

డిగ్రీ కోర్సులు రెండూ లేకుండా విశ్వవిద్యాలయం అంటే ప్రజల్ని మోసం చేయడమే కదా??

కేంద్ర స్పందన దున్నపోతు మీద వర్షంలా ఉంది!?

అసలు ప్రశ్నలు – కేంద్రానికి సమాధానాలున్నాయా?

గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యకు అర్హులు కాదన్న దురభిప్రాయమా?

కేవలం ఫొటోషూట్లకే మంత్రుల యాత్రలూ – అసలైన అభివృద్ధికి మొండివైఖరేనా?

వనదేవతల పేరును అడ్డుపెట్టుకొని ,

కార్యాచరణ లేకపోవడమే గిరిజనులకు అవమానమేగా!

ప్రజాధర్మ పార్టీ డిమాండ్లు – గిరిజనుల గళాలు:

1. అన్ని ప్రొఫెషనల్ కోర్సులు (మెడికల్, ఇంజినీరింగ్, ఫార్మసీ, వృత్తి విద్యలు) తక్షణమే ప్రారంభించాలి
2. అధ్యాపకులు, వసతులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి
3. ఏజెన్సీ విద్యార్థులకు స్కాలర్షిప్, వసతి, ఆధునిక వసతులు కల్పించాలి
4. యూనివర్సిటీని నామమాత్రంగా కాకుండా, పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలి

ఇది కోర్సుల కోసం కాదు హక్కుల కోసం పోరాటం!"

"గిరిజన విద్యను రాజకీయ అవసరాలకు తాకట్టు పెడితే ప్రతిస్పందన ప్రజల నుండే కాదు – చరిత్ర నుండీ వస్తుంది!"

"విద్యను నిలిపితే అభివృద్ధి ఆగుతుంది. అభివృద్ధి ఆగితే నమ్మకం నశిస్తుంది!"

సమాజానికి సందేశం – కేంద్రానికి మేలుకొలుపు:

యూనివర్సిటీ పేరిట ఆశ చూపించండి కానీ ఆశలు పాతిపెట్టకండి?

గిరిజన విద్యార్థుల కలలు – పగటి కలలుగా మిగిలిపోవద్దు?

ప్రతిష్ఠ మేలు చేయాలి గానీ మోసం చేయకూడదు?

ఇది యూనివర్సిటీ గాథ కాదు వనదేవతల విశ్వాసానికి పరీక్ష!"

"మోడీ ప్రపంచ దేశాల్లో ప్రజ్ఞాన నాయకుడిగా నిలుస్తున్నారు

కానీ మన రాష్ట్రంలోని వనవాసి గిరిజనుల భవిష్యత్తు ఎందుకు నిర్లక్ష్యం పాలవుతోంది?"

"సమ్మక్క – సారక్క పేరుతో స్థాపించిన యూనివర్సిటీ అభివృద్ధికి మార్గం కాకుండా ఆశల హంసగత మవడం బాధాకరం కాదు?"

"ఇది గిరిజన విద్య పై కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని పరీక్షించే సమయం!"

"సమ్మక్క – సారక్క వనదేవతలను అపహాస్యం చేసే విధంగా యూనివర్సిటీని నడపరాదు!"


ఈ వాక్యాలు – జనగుణంలో మార్పు తీసుకొచ్చే నినాదాలు:

# స్నేహం శాశ్వతం.తెలుగు ఉపన్యాసకులు, సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్. నియోజకవర్గం నేటి అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ నేటి స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని స్నేహం శాశ్వతమైనదని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్నేహం ఒక అనిర్వచనీయమైన అనుబంధమని,పిల్లలు లేని మమకారానికి ప్రతీకని,కష్టమైన సుఖమైన కలిసి పంచుకునే బంధం... నేనున్నానంటూ ఎవరైనా ఎప్పుడైనా,ఎక్కడైనా కలుస్తూనే ఉన్నారంటే వారు ఖచ్చితంగా స్నేహితులై ఉంటారన్నారు. కుటుంబ సభ్యులతో చెప్పుకొని ఎన్నో ఊసులు స్నేహితుల మధ్య అరమరికలు లేకుండా అలా...అలా మనసులో నుంచి బయటకు వచ్చేస్తాయని తెలిపారు.మంచి స్నేహితునికి మించిన వరం మరొకటి ఉండదనేది పెద్దల మాట.ఎందుకంటే అమ్మలోని ఆప్యాయత,నాన్నలోని ప్రేమ,అన్న లోని అనురాగం,అక్కలోని అభిమానం అన్ని రంగరిస్తే కనిపించేదే స్నేహమన్నారు.బాలల నుంచి వృద్ధుల వరకు మిత్రుల మధ్య దొర్లే కబుర్లే వేరన్నారు.మనసులోని అంతరంగ ఆవిష్కరణలే భిన్నమన్నారు.

# అనంతపురంలో సైబర్ క్రైమ్ ముఠా అరెస్ట్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 2 ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు కంబోడియా దేశం నుంచి ఫేక్ యాప్ల ద్వారా డబ్బు వసూలు చేస్తున్న దుండగులు రూ.41 లక్షలు స్వాధీనం.. భారీగా క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు స్వాధీనం మీడియా కు వివరాలు వెల్లడించిన అనంతపురం ఎస్పీ జగదీష్.

## మేరా యువభారత్" రంగారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య పథకాలపై వర్క్ షాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది....





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 02 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**
ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ ఆఫీస్ నందు "మేరా యువభారత్" రంగారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య పథకాలపై వర్క్ షాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేణుగోపాల్ సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు, మరియు పూర్తి చేసినటువంటి విద్యార్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు చేపడుతున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సుచించారు. సెట్విన్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను వివరిస్తూ తద్వారా వారికి కావలసిన ఉపాధి అవకాశాలను సులభంగా పొందవచ్చునని, అదేవిధంగా యువతకు ఉపయోగపడే వివిధ రకాల పథకాలను గురించి వివరించారు, జిల్లా యువజన అధికారి టి. ఐజయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ ముఖ్య పథకాలను మరియు వాటి యొక్క ఉపయోగాలను యువతకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధికారులు డిఆర్డిఎ దపియం ఆనంద్. సెర్ప్ ద్వారా యువత కిషోర సంఘాలను ఏర్పాటు చేసుకోవలని సుచించారు. ఎల్డిఎం శివ ప్రసాద్ ఎంఎస్ఎంఇ ల గురించి, మరియు పై చదువులు, ఉద్యోగం, స్వయంఉ పాదుల అవగాహనా విషయాన్ని వివరించారు. ఎం మాధురి డిఐసి ద్వారా జరుగుతున్న కార్యక్రమాలు వివరించారు. రమేష్ కేంద్ర ప్రభుత్వ పథకాలపై యువతకి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెడికల్ సూపర్వైజర్ వెంకట రావు. అక్షయ్ డిఐసి. దివాకర్ డిఆర్డిఎ. ఉప్పల్, ఘట్కేసర్. మల్కాజిగిరి. వివిధ కళాశాలల విద్యార్థులు. యువకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు విశ్వనాథ్ కుమార్, మరియు మై భారత్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి కట్టడికి ఈగల్ టీమ్ ఏర్పాటు చేశాం: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**
తెలంగాణలో డ్రగ్స్, గంజాయి కట్టడికి ఈగల్ టీమ్ ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి కేసుల్లో ఇరుక్కుంటున్నారని పేర్కొన్నారు. క్రీడా మైదానంలో యువత లేకపోవడంతో డ్రగ్స్ లాంటి పెడదారులు పడుతున్నారన్నారు. అందుకే తమ ప్రభుత్వం క్రీడా రంగంపై ఫోకస్ పెట్టిందని, రాష్ట్రానికి ఓ స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చామని స్పష్టం చేశారు.

## బనకచర్ల ప్రాజెక్టుకు మేము వ్యతిరేకం ఎంతటి పోరాటానికి అయినా సిద్ధం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**
హైదరాబాద్ పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టును తమ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బనకచర్లపై ఏపీ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు సరైనవి కావని తెలిపారు. లోకేష్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పోలవరం బనకచర్లకు పర్యావరణ అనుమతి లేదని, జి ఆర్ ఎం బి వ్యతిరేకించిందని గుర్తుచేశారు. ఇవాళ(శనివారం)తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్ చేశారు. తానే స్వయంగా తన లెటర్ హెడ్‌పై కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశానని స్పష్టం చేశారు. బనకచర్లను ఆపేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. బనకచర్లపై తమ స్టాండ్ క్లియర్‌గా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని.. గులాబీ నేతలు పబ్లిసిటీ కోసం మాత్రమే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు జాగ్రత్తలు తీసుకుంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. బీఆర్ఎస్ గాలి మాటలు తప్ప వాస్తవం లేదని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టుకు తాము వ్యతిరేకమని.. ఎంతటి పోరాటానికి అయినా తాము సిద్ధమని ఉద్ఘాటించారు. కేంద్ర బీజేపీతో టీడీపీ పొత్తు ఉందని మంత్రి నారా లోకేష్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పోలవరం బనకచర్ల ఇల్లీగల్ ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు..

## ప్రియురాలు ఫోన్ నంబర్ను బ్లాక్ చేసిందని యువకుడి ఆత్మహత్య



**సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 2**
ప్రేమ విఫలమై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన సూర్యాపేట జిల్లా బోడబండ్లగూడెంలో వెలుగుచూసింది. ఖమ్మం జిల్లాకు చెందిన ఓ యువతితో ఏపూరి ప్రవీణ్ (28) ఐదేళ్లుగా ప్రేమాయణం సాగిస్తున్నాడు. ఇటీవల ఆమె వేరే వ్యక్తితో తరచూ మాట్లాడుతుంది. ప్రవీణ్ ఫోన్ నంబరును కూడా బ్లాక్లో పెట్టింది. దీంతో మనస్తాపం చెంది ప్రవీణ్ బుధవారం బోడబండ్లగూడెంలోని తన ఇంట్లో గడ్డి మందు తాగాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు.

## హైదరాబాద్లో రోపేవే కు ప్లాన్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**
సిటీలో రోపేవే ల ప్రతిపాదనలు మరోసారి తెరపైకి వచ్చాయి. హైదరాబాద్ కు పర్యాటకుల తాకిడి పెరగడం, విదేశీయులు సైతం వస్తుండడంతో ఉమా అధికారులు టూరిజంపై ఫోకస్ పెట్టారు. ట్రాఫిక్ సమస్య కూడా పెరుగుతోందని, రద్దీ సమయంలో నగరాన్ని చూడటం కొంత ఇబ్బంది కలిగించే విషయమని భావిస్తున్నారు.దీంతో ఆకాశ మార్గాల వైపు అడుగులు వేస్తున్నారు.తొలుత గోల్కొండ నుంచి కుతుబ్షా రోప్ వే సాధ్యాసాధ్యాలపై చర్చిస్తున్నారు.

## సేవాలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో అనాధ విద్యార్థులకు సహాయం కునుసోతు మురళి నాయక్...



**హనుమకొండ ఆగస్టు 02 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**
సేవాలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో వడ్డేపల్లి సమీపంలోని సాయి సేవా ట్రస్టు సాయి స్పందన స్కూల్లో అనాధ విద్యార్థులకు బుక్స్ పెన్నులు పెన్సిల్స్ మరియు స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు సాయి స్పందన స్కూల్లో పంపిణీ అనాధ పిల్లల మధ్య సేవా కార్యక్రమం నిర్వహించడం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్ మరియు భూక్యా రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఇది కొంత సహాయకరంగా ఉంటుందని నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు అలాగే విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని విద్యార్థులు బాగా చదువుకొని వివిధ రంగాలలో రాణించాలని విద్యార్థుల భవిష్యత్ దేశ భవిష్యత్తు అని సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ కొనియాడారు విద్యార్థులకు అండగా సేవాలాల్ సేన సేవాలాల్ విద్యార్థి సేన ఉంటుందని మాట్లాడారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన నాయకులు జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా రామకృష్ణ నాయక్ వరంగల్ జిల్లా కన్వీనర్ ఇస్లావత్ మోహన్ నాయక్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ధరావత్ అఖిల్ నాయక్ సునీల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

## ఉద్యాన పంటలకు డిమాండ్

తాడికొండ : ఉద్యాన పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, అయితే కొన్ని కల్తీ కంపెనీలు, ఫెర్టిసైడ్స్ కారణంగా క్యాన్సర్ కారకాలు పెరుగుతున్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధికమ్యూనికేషన్ శాఖసహాయ మంత్రిడాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. లాం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వరి, ప్రత్తి, వేరుశనగ, మిర్చి, పచ్చిశనగ తదితర పంటలు పండిస్తున్నారన్నారు.వీటి సాగుకు రూ.35-50 వేల వరకు పెట్టుబడి అవుతుండగా రూ.20 వేలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుంటే పంట ఉత్పత్తి పెరుగుతుందని, అధికారికంగా ధ్రువీకరించిన విత్తనాలనే రైతులు ఉపయోగిస్తే సాగు పెరుగుతుందని చెప్పారు. వ్యవసాయ డ్రోన్‌ల సహకారంతోనూ ఉత్పత్తిని పెంచొచ్చని, అందుకు రైతులు కృషి చేయాలని సూచించారు. చత్తీస్‌ఘడ్ వంటి ప్రాంతాల్లో 50 శాతం సబ్సిడీపై వస్తున్న సోలార్ పంపులను రైతులు ఎక్కువగా వాడుతున్నారని, ఇక్కడా ఆ ప్రయత్నం జరగాలని ఆకాంక్షించారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో క్రీడారంగానికి మంచి రోజులు




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం తెలంగాణ క్రీడా విధాన ప్రణాళికను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడారంగంలో అత్యున్నత స్థాయిలో నిలబట్టే దిశగా తెలంగాణ క్రీడా విధాన ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్పోర్ట్స్ పాలసీపై క్రీడాకారులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తూ మక్తల్ నియోజకవర్గం లోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ ఆధ్వర్యంలో నాయకులు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ నూతన క్రీడా విధానంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి పూర్వపు ఉమ్మడి జిల్లాలో ఒక స్పోర్ట్స్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీంతోపాటు రాష్ట్రంలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో మినీ స్టేడియాలను ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలను రచించింది. సామాజిక, గిరిజన, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో క్రీడా అకాడమీలు ఏర్పాటు చేసి యువతలో క్రీడా నైపుణ్యాలు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టనున్నారు. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా వివిధ క్రీడల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, యువతకు క్రీడల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి మార్గం దిశగా చర్యలు చేపట్టనున్నారు. షూటింగ్ ఇతర అంశాల్లో భాగంగా స్పోర్ట్స్ అండ్ క్లేవ్ లో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు అభినవ్ బింద్రా, గగన్ నారంగ్, అంజు బాబి జార్జ్, అనిల్ కుంబ్లే లాంటి క్రీడాకారులతో చర్చించి క్రీడారంగం ఎదుగుదలకు పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఒలింపిక్స్ లాంటి మెగా ఈవెంట్లలో క్రీడాకారులు పథకాలు సాధించే దిశగా క్రీడా పాలసీని తయారు చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద క్రీడాకారులు సైతం అంతర్జాతీయ ఈవెంట్లలో పాల్గొనే విధంగా వారికి సరైన మౌలిక సదుపాయాలు కల్పించి, అర్హులైన క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇప్పించి వారిని పథకాలు సాధించే దిశగా తయారు చేయాలన్నదే తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి .గణేష్ కుమార్, కట్ట సురేష్ కుమార్ గుప్తా మాజీ ఉపసర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాసులు, శాలం,ఫయాజ్ ,నాయకులు వాకిటి శ్యామ్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, మందుల నరేందర్, శంషొద్దీన్, అఫ్రోజ్, మెకానిక్ రాము, మహమ్మద్ రఫ్, నీల గౌడ్ ఆనంద్, గుంతలి శివకుమార్, బ్యాగరి సురేష్, బహదూర్, సురేష్ గౌడ్, ముసలాయిపల్లి నాగరాజ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ...



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు, 02 నివాస్ న్యూస్ ప్రతినిధి:- దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి లోని కీసర గ్రామానికి చెందిన గుర్రం లక్ష్మారెడ్డికి వైద్య చికిత్స నిమిత్తం, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ, లక్ష 30 వేల రూపాయల చెక్కును శనివారం రోజున, మేడ్చల్ జిల్లా,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కోళ్ల కృష్ణ యాదవ్ కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రామిడి విజయ్ రెడ్డి, సీనియర్ నాయకుడు, మచ్చాని జంగయ్య యాదవ్, నాగారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బండారి మల్లేష్ యాదవ్, తటాకం అభిలాష్, చర్లపల్లి కృష్ణారెడ్డి, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్, పోచబోయిన రాజు యాదవ్, కీసరగుట్ట ట్రస్ట్ సభ్యుడు,ప్రవీణ్ ముదిరాజ్,కందడి సత్తి రెడ్డి, మచ్చాని శ్రీశైలం యాదవ్, ముద్దం మల్లేష్ యాదవ్, దయానంద్ గౌడ్, కుమ్మరి కృష్ణ, పోచబోయిన శ్రీశైలం యాదవ్, మెట్టు అంజయ్య యాదవ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


SBI भारतीय स्टेट बैंक State Bank of India
GOVERNMENT OF TELANGANA TREASURY DEPARTMENT
26072025
Pay Gurram Laxma Reddy A/c No. 79031279886 को या उनके आदेश पर Or Order
Rupees One Lakh Thirty Thousand Only ₹ 1,30,000/-
PD A/c 02 8443-800-02 For CM Relief Fund
District Code : 2500
Treasury Code : 2505
DDO Code : 2502-0801-001
Prefix : 25002505
Authorized Signature
⑈058125⑈ 500002391⑆ 20

ఎనుముల రేవంత్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి
తేది: 26-Jul-2025
నెం:285125/CMRF/2025
శ్రీ/శ్రీమతి Gurram Laxma Reddy గారికి
మీ దరఖాస్తును పరిశీలించి, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 1,30,000/- లు మంజూరు చేయడమైనది. చెక్కు నెం. 058125 తేది: 26-Jul-2025 జతపరచడమైనది. మీకు మంచి జరగాలని కోరుకుంటూ.
మీ భవదీయ,
(ఎనుముల రేవంత్ రెడ్డి)
GURRAM LAXMA REDDY
S/O GURRAM SHIVA REDDY
3-70, REDDYCOLONY, KEESARA, MEDCHAL MALKAJGIRI
KEESARA(M),MEDCHAL-MALKAJGIRI District
Mobile No. 9848349989
999

## అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన...





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 02 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య లోపానికి కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల కోసం కృషి చేస్తున్నామని దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప రామారావు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ నాలుగో వార్డు ఇందిరమ్మ కాలనీలో మార్కెట్ యార్డ్ దగ్గర కేఎల్ఆర్ వాటర్ ఫిల్టర్ నుంచి సైదులు ఇల్లు వరకు 5లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు బండ్లగూడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి యాదగిరి గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముప్పా రామారావు మాట్లాడుతూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మరిన్ని నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మాజీ ఉపాధ్యక్షులు గోవింద్ సింగ్, 4వ వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ దిలీప్ కుమార్, బి బ్లాక్ ప్రెసిడెంట్ ఈగశ్వేత, మాజీ వార్డ్ మెంబర్ బత్తుల సునీత సైదులు, మాజీ వార్డ్ మెంబర్ మణిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బజరంగ్ లాల్, కిషన్ సింగ్,1వ వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ శ్రీను, కొత్త రాజేశ్ గౌడ్, పోలు సాయి గౌడ్, వేణు గోపాల్ రెడ్డి, 4వ వార్డ్ మహిళా ప్రెసిడెంట్ బాలమణి, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు కాలనీ వాసులు పాల్గొన్నారు...

## భారీ వర్షాలతో అమర్‌నాథ్ యాత్రకు అంతరాయం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్2 బల్తాల్ మార్గంలో యాత్రను నిలిపివేసిన అధికారులు భారీవర్షాలకు దెబ్బతిన్న బల్తాల్ ట్రెక్కింగ్ మార్గం ఈ నెల 3 వరకు అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత.

# మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్కేసు నమోదుకు ఆదేశం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 2**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై వేసిన పరువునష్టం దావా కేసులో మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్‌తో పాటు నటి సమంత విడాకుల వ్యవహారంలో కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని నాంపల్లి కోర్టు పోలీసులను ఆదేశించింది. నిందితురాలు కొండా సురేఖపై ఆగస్టు 21వ తేదీ లోపు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితురాలికి నోటీసు జారీ చేయాలని నాంపల్లి కోర్టు స్పష్టం చేసింది. కేటీఆర్‌పైన కొండా సురేఖ నిరాధారమైన ఆరోపణలు చేశారని కేటీఆర్ న్యాయవాది వాదనలతో న్యాయస్థానం ఏకీభవించింది.

# ప్రముఖ సినీ కమెడియన్ నటుడు మదన్ బాబు కన్నుమూత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 02**

తమిళ్ చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది ప్రముఖ కమెడియన్ మదన్ బాబు, (71 ) కన్నుమూశారు. ఆయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. చెన్నైలోని తన నివాసంలో తెల్లవారు జాము మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మదన్ మృతి పట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆరు, జెమిని విక్రమ్, రన్, జోడీ, మిస్టర్ రోమియో, తెనాలి, ఫ్రెండ్స్, రెడ్ తదితర చిత్రాల్లో మదన్ నటించారు. పలు తెలుగు చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.


# కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఆగవు పొంగులేటి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 2**

తెలంగాణ : కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఆగవని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా సీఎం ఆలోచనకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రంపై ఆధారపడలేదని, కేంద్రం అనేక నిబంధనలతో కొర్రీలు వేస్తోందన్నారు. ఒక్కో ఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 1.52 లక్షలు కేంద్రం ఇస్తుందని చెప్పారు.

# కర్నాటక మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 2**

రేప్ కేసులో నిన్ననే దోషిగా తేల్చిన కోర్టు. ఇవాళ శిక్ష ఖరారు చేసిన బెంగళూరు కోర్టు. బాధితురాలికి రూ. 7లక్షలు చెల్లించాలని ఆదేశం. అత్యాచారం చేసి బెదిరించాడని ప్రజ్వల్‌పై గత ఏడాది మహిళ ఫిర్యాదు. అత్యాచారం చేసి వీడియో తీసి బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్న మహిళ. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణ.

# రూ.1 లక్ష కోట్లకు పైగా ప్రజల సంక్షేమంపై ఖర్చు చేశాంభట్టి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**

తెలంగాణ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు రూ. 1 లక్ష కోట్లకు పైగా ప్రజల సంక్షేమంపై ఖర్చు చేశామని డిప్యూటీ సీఎంభట్టి తెలిపారు. బి ఆర్ ఎస్, టి డి పి, బి జె పి, కలిసి బనకచర్ల ప్రాజెక్టు పేరుతో తెలంగాణపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ఢిల్లీకి వెళ్లడంతోనే బనకచర్ల ఆగిపోయిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు సరిదిద్దుతూ సాగునీటి ప్రాజెక్టులు అన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో త్వరితగతిన పూర్తి చేస్తున్నామని తెలిపారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం దామోదర




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**

తెలంగాణ ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. జనహిత పాదయాత్రలో భాగంగా అందోల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్, రాజనర్సింహా సమావేశమయ్యారు. కార్యకర్తలకు అండగా ఉంటామని మంత్రి భరోసా కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

# స్ట్రాంగ్ రూమ్లు సిద్ధం చేయండి ఎస్ ఇ సి




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 2**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై ఒకవైపు ప్రభుత్వం పోరాటం చేస్తుండగా, మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎలక్షన్స్ నిర్వహణకు రంగం సిద్ధం చేస్తోంది. బ్యాలెట్ పెట్టెలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్లను సన్నద్ధం చేయాలని తాజాగా అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది, ఇతర సామగ్రితో పాటు పూర్తి సమాచారాన్ని నిర్ణీత నమూనాలో పంపించాలని ఇప్పటికే సూచించింది.

# ఏపీ సీఎం కి స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**

దర్శిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు, అధికారులు

# తిరుపతిలో అధిక శబ్ద వాహనాలపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 2**

తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్, ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీలు జే వెంకటరావు (అడ్మిన్), కె రవిమనోహర ఆచారి (లా / ఆర్డర్) పర్యవేక్షణలో ట్రాఫిక్ డిఎస్పీపి రామకృష్ణచారి నాయకత్వంలో తిరుపతి పట్టణంలో శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ఏ.సంజీవ కుమార్, ఎం భాస్కర్ నాయక్, పి సుబ్బారామి రెడ్డి, ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న ఈ ప్రత్యేక చర్యలో మోటార్ వాహనాల చట్టానికి విరుద్ధంగా అధిక శబ్దాన్ని సృష్టించే సైలెన్సర్లు, హారన్స్ అమర్చిన వాహనాలపై కఠినంగా జరిమానాలు విధించబడ్డాయి. ఇప్పటివరకు, 60 ద్విచక్ర వాహనాల అధిక శబ్ద సైలెన్సర్లు తొలగింపు మరియు 500 అధిక శబ్ద హారన్స్ లపై జరిమానా మరియు తొలగింపు, ఈ చర్యలు మోటార్ వాహనాల చట్టం 1988 సెక్షన్ 190(2) ప్రకారం తీసుకోబడినవి. వాహన యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించి, శబ్ద కాలుష్యంతో ఏర్పడే ఆరోగ్య, పర్యావరణ సమస్యలు వివరించబడ్డాయి. చాలా మంది వాహనదారులు తమ పొరపాటును అంగీకరించి స్వచ్ఛందంగా హారన్స్, సైలెన్సర్లు అప్పగించారు.

ప్రజలందరికీ విజ్ఞప్తి

తిరుపతి ట్రాఫిక్ పోలీసులు అన్ని వాహనదారులకు విజ్ఞప్తి చేస్తున్నది ఏమనగా, శబ్ద కాలుష్యానికి కారణమయ్యే అధిక శబ్ద హారన్స్ మరియు సైలెన్సర్లను ఉపయోగించకుండా, నగర ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించేందుకు సహకరించగలరని కోరుతున్నాము.



# మందమర్రి మండలం రామక్రిష్ణపూర్ కాకతీయకాలనీ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం ను ప్రారంభించిన కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.

మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్ 2 పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల డీసీపీ భాస్కర్. మంత్రి వివేక్ వెంకటస్వామి సార్ కామెంట్స్.. కాంగ్రెస్ ప్రజా పాలనలో నాణ్యమైన విద్యను అందించేందుకు పెద్దపీట వేస్తుంది. ఒక్కొక్క నియోజక వర్గనికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. పేదప్రజలకు ఉచితంగా 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నాం.



# టీబీజీకేఎస్‌కు కొత్త నాయకుడెవరు..?

**పగ్గాలు ఎవరికి..? ప్రశ్నలు ఎన్నో..!**

**సమాధానం ఇంకా అందని స్థితిలో..!**

**కార్మికుల ఆశల కాంతిలో కొత్త నేత కోసం అధిష్టానం సంప్రదింపులు..!**







**గోదావరిఖని, ఆగస్టు 2 ( నివాస్ న్యూస్):**

"పదోన్నతిలో పదవి పోయింది.. ఇప్పుడు పగ్గాలు ఎవరిది?" అనే చర్చ సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతంలో కార్మికుల్లో హాట్ టాపిక్‌గా మారింది. టీబీజీకేఎస్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మిర్యాల రాజిరెడ్డికి తాజాగా ఈ1 గ్రేడ్‌కు అధికార పదోన్నతి రావడంతో, ఉద్యోగ నియమావళి ప్రకారం రాజకీయ యూనియన్లలో కొనసాగలేరు. ఫలితంగా, పార్టీ – యూనియన్, ఇద్దరికీ ఆయనను విరమింపజేసే పరిస్థితి ఏర్పడింది.

మిర్యాల రాజిరెడ్డి అనుభవంతో కూడిన నాయకుడు. గతంలో యూనియన్‌కు చేసిన సేవలు అపూర్వం. కానీ, ఇప్పుడు "అధికార పీఠం"ను ఎక్కిన ఆయన, ఉద్యోగ నియమాల వల్ల "కార్మిక నేత"గా నిలవలేని పరిస్థితిలో ఉన్నారు. ఆ ఒక్క నెల పదవీవిరమణ మిగిలి ఉన్నా, ప్రస్తుత స్థితిలో ఆయన యూనియన్‌తో కొనసాగడం నిబంధనలకు విరుద్ధమే.

వర్గీయ పోరుతో మారనున్న సమీకరణాలు..!

గత సింగరేణి ఎమ్మెల్యే ఎన్నికల్లో టీబీజీకేఎస్ అనూహ్యంగా పరాజయం పాలవడం, యూనియన్ లో ఏర్పడిన మూడు వర్గాలు – వెంకట్రావ్, కెంగర్ల మల్లయ్య, మిర్యాల రాజిరెడ్డి – తమంతట తాము రాజీనామాలు చేయడం తదితర పరిణామాలు పార్టీలో అసంతృప్తిని మిగిల్చాయి. తర్వాత మళ్లీ మిర్యాల రాజిరెడ్డి పగ్గాలు చేపట్టగా, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఇంచార్జ్‌గా నియమించి యూనియన్‌ను బలోపేతం చేసేందుకు బీఆర్ఎస్ అధిష్టానం ముందుకు వచ్చింది.

"ఉద్యోగం తాలూకు నిబంధనలు" నాయకత్వానికి ఇబ్బందులు

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులకు రాజకీయంగా, ప్రత్యేకించి యూనియన్ ప్రాతినిధ్యంగా ఉండేందుకు నిబంధనలు నిషేధంగా వ్యవహరిస్తాయి. అధికారిగా పదోన్నతిని అంగీకరించిన వెంటనే, రాజకీయంగా బాధ్యతలు వదలాల్సిన అవసరం తప్పదు. మిర్యాల రాజిరెడ్డికి ఇది చట్టపరంగా ఎదురైన కాటుగా మారింది.

పదవీవిరమణ తర్వాత మళ్లీ రాజకీయంగా ఎదగగలరా..?

"కేవలం ఒక్క నెల మిగిలి ఉండగా పదోన్నతి ఎందుకు తీసుకున్నారు?" అంటూ కొన్ని వర్గాలు మిర్యాలపై నిప్పులు చెరిగిపోతున్నాయి. "వాస్తవంగా కార్మికుల పట్ల మమకారం ఉంటే, పదోన్నతిని తిరస్కరించి, చివరి వరకు కార్మికుల మధ్యనే ఉండేవారు కదా!" అనే వాదన బలంగా వినిపిస్తోంది.

మరోవైపు, కొందరు మాత్రం ఆయన అనుభవాన్ని గౌరవిస్తూ, పదవీవిరమణ తర్వాత మళ్లీ కార్మిక ఉద్యమాల్లో కొనసాగవచ్చని అభిప్రాయపడుతున్నారు. కానీ, ఇది యూనియన్ పరంగా ప్రశ్నార్థకం అయింది.


కొత్త నేత కోసం కసరత్తు..!

ఈ పరిణామాలన్నింటితో, టీబీజీకేఎస్‌లో ఇప్పుడు ఒక కీలక ఘట్టం ప్రారంభమైంది. కొత్త నాయకుడెవరు? ఆయన వర్గ రాజకీయాలకు అతీతంగా యూనియన్‌ను ఏకం చేయగలరా? కార్మికుల విశ్వాసాన్ని సంపాదించగలరా? అనేవి ఎదురుచూస్తున్న ప్రశ్నలు.కార్మికుల మద్దతు, సింగరేణి భవిష్యత్తును ప్రభావితం చేసే ఈ నాయకత్వ మార్పుఒకరికే కాదు, యూనియన్‌కు కూడ టర్నింగ్ పాయింట్ కానుంది..!

# దొంగచాటుగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు : సిపిఎం

తాడేపల్లి : విద్యుత్ స్మార్ట్ మీటర్లు వద్దంటూ సిపిఎం ఆధ్వర్యంలో ఉండవల్లి సెంటర్లో శనివారం ప్రచారం చేపట్టారు. దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల మాటున మరో రూ. 13 వేల కోట్ల దోపిడీకి కూటమి ప్రభుత్వం తెరలిపిందని విమర్శించారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన మంత్రి నారా లోకేష్ నేడు సమర్థించడం క్షంతవ్యం కాదన్నారు. దొంగచాటుగా స్మార్ట్ మీటర్లను పెడుతున్నారని, వీటి వల్ల పూటకో రేటు చొప్పున వినియోగదార్ల నడ్డి విరుస్తారని హెచ్చరించారు. 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలు తెచ్చిన చంద్రబాబు అధికారం కోల్పోయిన సంగతిని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు కె.మేరి, టి.బక్కిరెడ్డి, కె.రామకృష్ణ, సుందర్‌రావు, నవీన్‌ప్రకాష్, పి.బాబురావు పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఘననివాళుల అర్పించిన ఏపీ సీఎం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 2

ఆజన్మాంతం భరతమాత సేవలో తరించిన మహనీయుడు పింగళి వెంకయ్య. జాతీయ పతాకం వినువీధిలో ఎగురుతున్నంత కాలం పింగళి వెంకయ్య గుర్తుంటారు సీఎం చంద్రబాబు

## శ్రీశైలానికి తగ్గిన వరద ప్రవాహం



శ్రీశైలం ప్రాజెక్టు :నివాస్ న్యూస్ ప్రతినిధి కృష్ణా ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది. దీంతో ఎనిమిది గేట్లలో ఒక గేటును మూసివేసి ఏడు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శనివారం సాయంత్రం ఆరు గంటల సమయానికి ఎగువ జూరాల నుంచి 1,64,975 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 23,046 క్యూసెక్కులతో కలిపి మొత్తం 1,88,021 క్యూసెక్కుల నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతున్నాయి. అదే సమయానికి ఏడు గేట్లను పది అడుగుల మేర ఎత్తి నాగార్జునసాగర్‌కు 1,87,530 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడుకు 35 వేల క్యూసెక్కులు, హంద్రీనీవా సుజలా స్రవంతికి 3,062, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రంలో గడిచిన 24 గంటలలో 39,047 క్యూసెక్కుల నీటితో 16.953 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి, కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో 30,385క్యూసెక్కుల నీటితో 15305 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తిని చేస్తూ నాగార్జునసాగర్‌కు66,102 క్యూసెక్కులనీటిని విడుదల చేస్తున్నారు.

## తిరుపతిలో మీడియా ప్రతినిధులకు క్యూఆర్ కోడ్ తో ప్రెస్ స్టిక్కర్లు అందజేత



తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 2

జిల్లా వ్యాప్తంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అభ్యర్థన మేరకు, తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ ఆదేశాలపై, క్యూఆర్ కోడ్ కలిగిన ప్రత్యేక ప్రెస్ స్టిక్కర్లు మీడియా ప్రతినిధులకు అందజేయడం జరిగింది. ఈ స్టిక్కర్లను స్కాన్ చేస్తే, పాత్రికేయుల పేరు, వారు పనిచేస్తున్న మీడియా సంస్థ పేరు, డిజిగ్నేషన్, కలెక్టర్ ఇచ్చిన గుర్తింపు (అక్రిడేషన్) నంబర్ వంటి వివరాలు కనిపిస్తాయని అధికారులు తెలిపారు. ఈ ఏర్పాటుతో నకిలీగా ప్రెస్ అంటూ తిరుగుతున్నవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రెస్ స్టిక్కర్లు పోలీసుల అనుమతి లేకుండా ఎవరైనా తయారు చేస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ, నిజమైన విలేకరుల హక్కులను కాపాడేలా జిల్లా ఎస్పీ చేసిన ఈ చర్య అభినందనీయమన్నారు...

## సమస్యలపై స్విగ్గీ కార్మికుల నిరసన

గుంటూరు : ఎండా, వానను లెక్కచేయకుండా ప్రజలకు ఫుడ్ డెలివరీ చేస్తున్న స్విగ్గీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆలిండియా గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా గౌరవాధ్యక్షులు బి.ముత్యాలరావు కోరారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో స్విగ్గీ కార్మికుల సమస్యలపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ గత 8, 9 సంవత్సరాలుగా స్విగ్గీ సంస్థలో పనిచేస్తున్న ఫుడ్ డెలివరీ కార్మికులకు ఎలాంటి, సమాచారమూ లేకుండా, అర్ధాంతరంగా పాత పే-ఔట్ విధానాన్ని మార్చి కొత్త పద్ధతిలో తక్కువ పే-ఔట్, ఇన్సెంటివ్‌లు రద్దు చేయటం సరికాదన్నారు.

## హీరోయిన్ రమ్యకు అత్యాచార బెదిరింపులు ఇద్దరు అరెస్ట్




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2

ప్రముఖ కన్నడ హీరోయిన్, మాజీ ఎంపీ రమ్యపై బెదిరింపులకు పాల్పడిన కేసులో ఇద్దర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో 11 మందిని గుర్తించారు. వారిని అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. రేణుకా స్వామి మర్డర్ కేసు విషయంలో రమ్యకు, దర్శన్ ఫ్యాన్స్‌కు మధ్య గత కొన్ని నెలల నుంచి ఆన్‌లైన్ యుద్ధం నడుస్తోంది. కొన్ని రోజుల క్రితం రమ్య తన సోషల్ మీడియా ఖాతా ద్వారా రేణుకా స్వామి కేసుపై స్పందించారు. అతడి కుటుంబానికి న్యాయం జరగలేదని అన్నారు. దర్శన్ ఫ్యాన్స్‌గా చెప్పుకున్న కొంతమంది ఆమెపై రెచ్చిపోయారు. అసభ్య కామెంట్లతో రమ్యను ఇబ్బంది పెట్టారు. చంపేస్తామని, అత్యాచారం చేస్తామని బెదిరించారు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. జులై 28వ తేదీన తనపై అసభ్య కామెంట్లు చేసిన 43 సోషల్ మీడియా ఖాతాలపై కంప్లైంట్ చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ 13 అకౌంట్లకు చెందిన వ్యక్తులు రమ్యపై తీవ్ర కామెంట్లు చేసినట్లు గుర్తించారు. బెంగళూరు పక్క జిల్లాలకు చెందిన ఇద్దర్ని అరెస్ట్ చేశారు. అయితే, వారునిజంగా దర్శన్ ఫ్యాన్సా..కాదా అన్నదానిపై క్లారిటీ లేదు. పోలీసులు ఆ విషయంపై కూడా విచారణ చేస్తున్నారు. ఇక, కేసు పెట్టిన కొన్ని రోజులకే పోలీసులు ఇద్దర్ని అరెస్ట్ చేయటంపై రమ్య స్పందించారుఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో శనివారం కొన్ని స్టోరీలు పెట్టారు.ఆ స్టోరీలలో కర్ణాటక హోమ్ మినిష్టర్ జీ పరమేశ్వర, బెంగళూరు పోలీస్ కమిషనర్, సీసీబీ టీమ్ మొత్తానికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. చట్టం చేతుల నుంచి తప్పించుకోవటం కష్టమని అన్నారు..

## విలువల్ని ప్రపంచానికి చాటాలి : గవర్నర్


గుంటూరు : విద్యాభ్యాసం సమయంలో నేర్చుకున్న విలువలు, నీతి, సహనం ప్రపంచానికి చాటి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 13వ స్నాతకోత్సవంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విజయం అంటే అది ఒక ప్రయాణం అని, మన ప్రయత్నాలలో, మన కృషిలో ఉందన్నారు. సొంత లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకునే వారే విజేతలుగా నిలుస్తారని అన్నారు. ప్రతి ఒక్కరి ప్రయాణం ప్రత్యేకమైందని, ఇతరులతో మిమ్మల్ని పోల్చుకోవద్దని చెప్పారు. అనేక అపజయాల తర్వాత కూడా ప్రయత్నిస్తూ ఉంటే విజయం సొంతం అవుతుందని అమెరికా పూర్వ అధ్యక్షులు అబ్రహం లింకన్ జీవితాన్ని పరిశీలిస్తే అర్థం అవుతుందన్నారు. ప్రయాణం మొదలెట్టడమే మొదటి విజయమని, ప్రతిజ్ఞ, పట్టుదల, కృషి ఉంటే ప్రతి ఒక్కరూ విజేతలవ్వగలరని తెలియజేశారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులందరిలో శాంతి సామరస్యం పెంపొందించాలన్నారు. ప్రపంచం వైపు చూస్తే సయోధ్యకంటే సంఘర్షణ, సామరస్యత కంటే విభేదాలు, శాంతికన్నా కలహాలు కనిపిస్తున్నాయన్నారు. దేశాధినేతల మధ్య సహకారం తగ్గిపోవడం, పరస్పర నిందారోపణలు, ప్రాంతీయ స్థాయిలోనూ అసహనాలను పెంచుతున్నాయన్నారు. మీ ఇంట్లో, పరిసరాల్లో, కార్యాలయంలో సామరస్యాన్ని, శాంతిని పెంపొందించటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

## హమ్మయ్య ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!



రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

## నాగార్జున సెంచరీ గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లోనా!




కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. స్టోరీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడంలేదు. ఇప్పటికే చాలా మంది దర్శకులు స్టోరీలు వినిపించారు. కానీ ఆవేవి కింగ్ ని మెప్పించలేకపోయాయి. నచ్చిన స్టోరీల విషయంలో సరైన డెవలెప్ మెంట్స్ కుదరడంతో ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో తమిళ్ డైరెక్టర్ రా కార్తీక్ పేరు తెరపైకి వచ్చింది. ఇతడేమి స్టార్ డైరెక్టర్ కాదు. సక్సెస్ రికార్డులేవు. రెండు చోట్లా కూడా ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే నాగ్ ఇప్పుడీ డైరెక్టర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవలే స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ తాజాగా ఇదొక మాఫియా బ్యాక్ డ్రాప్ లో డిఫరెంట్ జోనర్ కథ అని తెలిసింది. స్టోరీలో ఆ పాయింట్ కే నాగార్జున ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రధమార్ధం పూర్తి స్టోరీని నేరేట్ చేసాడట. అది నాగ్ కి బాగా నచ్చింది. ప్రస్తుతం ద్వితియార్ధం కథ రెడీ అవుతుందని సమాచారం. ఇటీవలే స్టోరీకి సంబంధించి పనులు ఎంతవరకూ వచ్చాయని నాగార్జున స్వంయగా ఫోన్ చేసి వివరాలు ఆరా తీసారట. అందుకు కార్తీక్ మరో రెండు..మూడు నెలలు సమయం పట్టొచ్చాని చెప్పారట. దీంతో నాగ్ కూడా కావాల్సినంత సమయం తీసుకుని ద్వితి యార్ధం బాగా ఉండేలా చూడమన్నారట. సెకెండ్ హాఫ్ నచ్చితే నాగ్ సెంచరీ కన్ఫమ్ అయినట్లే. ప్రస్తుతం నాగార్జున 'కూలీ','కుభేర' చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమా కథలు కూడా గ్యాంగ్ స్టర్ స్టోరీలే. దీంతో నాగ్ ఆ స్టోరీలకు బాగా కనెక్ట్ అయినట్లు కనిపిస్తుంది.

## నోరాతో పోటీపడలేక చేతులెత్తేసారు



ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ లో ఎవరు ముచ్చటించినా నోరా లుక్స్ గురించి , అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. యూత్ లో నోరాను ఆరాధించి, ప్రేమించే వీరాభిమానులు న్నారు. అందుకే బాలీవుడ్ లో ఎంత పోటీ ఉన్నా, కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఏల్తోంది. తనదైన అందం ఆకర్షణ, అద్భుతమైన డ్యాన్సింగ్ నైపుణ్యంతో నోరా ఫతేహి ఈ డికేడ్ లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నోరా బంగారు రంగు బికినీలో గుబులు రేపిన తీరు గురించి చర్చిస్తున్నారు. ఇందులో భూమి పెడ్నేకర్ లాంటి భామ రసవత్తరమైన సన్నివేశాల్లో కనిపించినా కానీ, నోరాషో స్టాపర్ గా నిలిచింది. ఇక ఇందులో ఇషాన్ ఖట్టర్ , భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించగా, నోరా పరిమిత సమయం మాత్రమే కనిపిస్తుంది. జీనత్ అమన్, సాక్షి తన్వర్, విహాన్ సమత్, మిలింద్ సోమన్, చంకీ పాండే వంటి ప్రతిభావంతులైన తారలు ఈ సిరీస్ లో నటించారు. కానీ ఇది చెత్త కథ, కథనాలతో విసిగించిందని రివ్యూవర్లు పేర్కొన్నారు. ఈ సిరీస్ కి ప్రధాన ఆకర్షణ ఏది? అంటే నోరా ఫతేహి అందచందాలు, బికినీ యాక్ట్ అని చెబుతున్నారు. నోరా ఫోటోలు వీడియోలు కూడా అంతర్జాలంలో వైరల్ అవుతున్నయి. నోరా ది రాయల్స్ లో ప్రిన్సెస్ ఆయేషా అనే పాత్రలో నటించింది. ఇషాన్ ఖత్తర్ మాజీ ప్రేయసిగా స్టీమీ సన్నివేశాల్లో జీవించింది.

నివాస్ న్యూస్



మేఘా హాట్ ఇన్ శారీ